**JAI BABA**

# ఏమని కీర్తింతురా

*(బాల గోపాల భాస్కరరాజు)*

***(starts with saaki..... then Harmonium bit.....)***

ఏమని కీర్తింతురా ! నా సామి !
ఎంతని నుతియింతురా ! **!!ఏమని!!**

ఏమని కీర్తింతు - ఎంతని నుతియింతు
దేవాదిదేవ! ని దివ్య వైభవము **!!ఏమని!!**

తొలిపాట నా యదలో - తొలకరై మెరిసింది
తోలి చూపులో కరుణ - జలధరము కురిసింది
ఎన్నుకొని నీ దివ్య - సన్నిధికి పిలిచావు
సన్నిధిలో నీ ప్రేమ - పెన్నిధి ని పంచావు **!!ఏమని!!**

ఎన్నడెఱుగని నీపై – ఎలానో? మమకారం
ఏలనో ? నాపైన – ఎనలేని అనురాగం
మూగవానిగ నుండి – మూలమెరిగించావు
జగతి లో నీకెవరు - సాటి లేరన్నావు **!!ఏమని!!**

ధరలో జీవులకెల్ల – పరమాత్మ నన్నావు
పరమగురువులకెల్ల – పరమేష్ఠి నన్నావు
నేను - నీవు కలసి - 'మనము' కాదన్నావు
"నేను" న్న తావులో – నీవుండవన్నావు **!!ఏమని!!**

నిన్ను నమ్మిన బుధులు – నిజము తెలిసిన ఘనులు
నిన్ను చూడగ జాలు – కన్నులున్నవి చాలు
నిన్ను వీడని ప్రియులు – నీదు శరణార్థులు
నిన్ను పొందగ జాలు – నిధులున్న ఋషులు (low) **!!ఏమని!!**

పరమధామము నందు – పవళించి యుంటావు
ఈరేడు లోకాలు - ఏలుకొనుచుంటావు
ప్రేమ సుందర మెహెర్ ప్రియతమా ! జోహార్ !
కామదూరుల చేసి కరుణించు అవతార్ ! **!!ఏమని!!**

ఏమని కీర్తింతురా ! నా సామి !
ఎంతని నుతియింతురా !

ఏమని కీర్తింతు - ఎంతని నుతియింతు
దేవాదిదేవ! ని దివ్య వైభవము